


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 08 డిసెంబరు, 2024 | పేజీలు : 4






### స్వరాష్ట్రంలోనూ ఫ్లోరైడ్ నుంచి

# నల్లగొండకు కలగని విముక్తి








వివరాలు మెయిన్‌లో

## ఘనంగా సిఎం కప్ 2024 పోటీలు ప్రారంభం

### నల్లగొండలో పోటీలను స్పోర్ట్స్ అథారిటీ అధికారిక గీతాన్ని ప్రారంభించిన సిఎం



**ప్రజాపక్షం/ నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం అన్ని గ్రామాల్లో సీఎం కప్ మొదటి అంచె ఘనంగా ప్రారంభమైనాయి. నల్లగొండ పట్టణంలో జరిగిన ప్రజాపాలన ముగింపు వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఈ పోటీలు ఒక పండుగ వాతావరణం లో ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయి. ఆ తదుపరి జరిగిన బహిరంగ సభలో స్పోర్ట్స్ అథారిటీ అధికారిక గీతాన్ని కూడా ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పోటీలలో పాల్గొంటున్న ప్రతి ఒక్క క్రీడాకారుడి సమాచారాన్ని సంక్షిప్తం చేసి భవిష్యత్తు అవసరాలకు వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఒక ఏడాదిలోనే ద్విగినీ కృత అభివృద్ధి సాధించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ని ఆయన అభినందించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సమన్వయం చేసిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు నల్గొండ జిల్లాకు చెందిన పలువురు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు స్థానిక సంస్థల నేతలు వివిధ జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణమహోత్సవం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మార్గశిర మాస షష్ఠిని పునస్కరించుకుని శనివారం మండ లం పరిధిలోని చెర్వుగట్టు గ్రామ శివారులో గల శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ఆలయ నిర్వాహకులు జయారపు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ పురోహితుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ లు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి దంపతులు, చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరట్టుపల్లి హనుమంతు దంపతులు, దేవాలయ నిర్వాహ కమిటీ సభ్యుడు జయారపు రామకృష్ణ దంపతులు,కొండూరు వెంకటేష్ దంపతులు ,పసునూరి రమేష్ దంపతులు పాల్గొని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి, నార్కెట్పల్లి బిజెపి నాయకులు ముంత నరసింహ యాదవ్, విష్ణు సారబు శ్రీను, భక్తులు స్థానికులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆర్‌డిఒకు వినతి

**ప్రజాపక్షం/కోదాడటౌన్:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పలు దినపత్రికల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో కొనసాగుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా నిలుస్తూ సమాచారం అందజేస్తున్న జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని గడ్డం అంజి అన్నారు. శనివారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. 2024 అక్టోబర్‌లో చేపట్టాల్సిన నూతన అక్రిడేషన్ జారీ ప్రక్రియను ఇప్పటి వరకు కాలయాపన చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెట్టడం సమంజసంకాదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాణాల అబ్రహం ఉన్నారు.

## గుంతలు పూడ్చివేత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 43, 28 వార్డుల మధ్య గల సరిహద్దులో ఉన్న ఉస్మానియాత మసీద్‌కు వెళ్లే రోడ్డు గుంతలు మారి ఎన్నో ఏండ్లుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడినప్పుడల్లా గుంతలో నీరు చేరి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని 43వ వార్డుకు చెందిన సీపీఎం నాయకులు, సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ అయూబ్ తన సొంత ఖర్చులతో గుంతలుగా మారిన రోడ్లను శనివారం మరమ్మతులు చేయించారు. తనే స్వయంగా గుంతలను పూడ్చివేశారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలు గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సొంత ఖర్చులతో అయూబ్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బెడ్ షీట్స్ పంపిణీ

**ప్రజాపక్షం/యాదాద్రి :** కలెక్టరేట్ సమావేశం మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు 3000 బెడ్ షీట్‌లను శనివారం పంపిణీ చేశారు. శ్రీ గోపాల్ అగర్వాల్ ఉదార స్వభావముతో ఎస్సి,ఎస్టి,బిసి, మైనారిటీ ప్రభుత్వ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 3000 బెడ్ షీట్స్ ఉచితంగా అందించారు. జిల్లా కలెక్టర్ అన్ని సంక్షేమ శాఖల అధికారులకు బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. ట్రైబల్ హాస్టల్‌లకు 528, బిసి వెల్ఫేర్ హాస్టల్‌లకు 1007, ఎస్సి వెల్ఫేర్ హాస్టల్‌లకు 100, కెజిబివి, మోడల్ స్కూల్‌లకు 1365 బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎంఎల్ఎ శంకర్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** వెలమ కులస్తులను తీవ్ర అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్ ఎంఎల్‌వి వీర్లపల్లి శంకర్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పలువురు వెలమ కుల అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల వెలమ సంఘం నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీగా తరలివెళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, తీగల కరుణాకర్ లు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సంఘ వ్యతిరేక మాటలతో రెచ్చగొట్టే ధోరణిలో సమాజంలో కక్షలు పెంచే విధంగా ఎంఎల్‌వి మాట్లాడటం సరైంది కాదన్నారు. ఎంఎల్‌ఎ వ్యాఖ్యలను వెలమ సంఘం



తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే వెలమ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముందుముందు ఇటువంటి వ్యాఖ్యలు ఎవరు చేయకుండా ఎంఎల్‌ఎపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గుండపనేని కొండల్‌రావు, రౌతు వెంకటేశ్వరరావు, నేలవెల్లి శ్రీనివాసరావు, శేషగిరిరావు, గుండపునేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న కోదాడ కోర్టులలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.సురేష్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులలో కక్షిదారులు రాజీపడటం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయని, లోక్ అదాలత్ నిర్వహణపై శనివారం కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జి మాట్లాడుతూ లోక్ ఆదాలత్‌పై కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ పడితగిన కేసులలో ఇరువర్గాల రాజీపడి తమ కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాలని, వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపిపిలు సిలివేరు వెంకటేశ్వర్లు, కళ్యాణి, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జెఎన్టీయు ప్రొఫెసర్ డాక్టర్ కెపి సుప్రీత అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో 2024 స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. విలువలతో కూడిన ఇద్యను పొందాలన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుండి ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్లుగా పట్టాలు పొందడం గర్వకారణమన్నారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించేందుకే కళాశాలను స్థాపించినట్లు తెలిపారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. గాంధీ, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, ప్రవంతి, జనార్ధన్, శివాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.




## భువనగిరిలో ఆటోల బంద్

**ప్రజాపక్షం/భువనగిరి:** తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసి పిలుపు మేరకు జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసి జిల్లా అధ్యక్షుడు కొమ్ము జగదీష్ బాబు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు వెల్వర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గూడా నర్సింగరావు, బస్టాండ్ అధ్యక్షులు యాట మధు, జై భీమ్ స్వర్ణగిరి, అధ్యక్షులు నిజాం, కార్యవర్గ సభ్యులు పోకల దశరథ, ఎండి.మోసిన్, కన్నా గోపీ శ్రీను, ఎండి సిద్ధిక్, పాశం రాజు, జహంగిర్, బాసాని నవీన్, పొట్ట నరేష్, తాటికాయల శివశంకర్, నవీన్, శ్యామ్ కొంగల అశోక్, చామల రఘుపతి, బండారి సుమన్, ప్రవీణ్, ఎండి.సాదిక్ డ్రైవర్లు బంద్‌లో పాల్గొన్నారు. సంపూర్ణ మద్దతు తెలిపారు.



## సుబ్రహ్మణ్య అభిషేకాలు, కల్యాణోత్సవం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా భువనగిరిలోని శ్రీ ధర్మశాస్త్ర శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్.నరేంద్ర శర్మ పంతులు ఆధ్వర్యంలో అభిషేకాలు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు గురుస్వామి, ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు మంచాల ప్రభాకర్, సభ్యులు పూల శ్రీనివాస్ పాల్గొన్నారు. అన్న ప్రసాద పంపిణీలో అయ్యప్ప స్వాములు బిక్ష స్వీకరించారు.



## నేడు ఉచిత ఆయుర్వేద శిబిరం

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణానికి చెందిన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంతచక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్‌చంద్ర లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక బస్టాండ్ ఎదురుగా బాలుర ఉన్నత పాఠశాలలో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ క్యాంపు యందు సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షించి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దగ్గు, జలుబు, ఆస్తమా, కీళ్ల నొప్పులు, మోకాలినొప్పులు, చర్మ సమస్యలు తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 22 గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల



**ప్రజాపక్షం/మునగాల:** గ్రామ పంచాయతీ రెండో విడత సాధారణ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మునగాల మండల పరిధిలోని 22 పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధికారి రమేష్‌దీన్‌దయాల్ శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 గ్రామ పంచాయతీల్లో మొత్తం 210 వార్డులు, పురుష ఓటర్లు 18028, మహిళ ఓటర్లు 08943 మొత్తం 36,971 ఓటర్లని, 139 పోలింగ్ కేంద్రాల్లో 200 ఓటర్లు ఉన్నారని, 68 పోలింగ్ స్టేషన్‌లలో 200 నుండి 400 మంది ఓటర్లున్నారని జిల్లా కలెక్టర్ ఆమోదంతో మొత్తం 210 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే వెంటనే రాత పూర్వకంగా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దార శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భయాందోళనలో జంకుతండా ప్రజలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలం జంకుతండాలో ఇంట్లో వస్తువులు ముట్టుకుంటే షాక్ వస్తుంది. దీంతో తండా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విషయం విద్యుత్ అధికారులు తెలిపినా పట్టించుకోకపోవడంతో తండా ప్రజలు కరెంట్ ఎర్త్ ప్రదేశంలో నీళ్ల పోసి షాక్ రాకుండా నివారించారు. శనివారం గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది రోజులుగా కరెంట్ వచ్చి పోతుండడం, అదే సమయంలో కరెంట్ వచ్చిన సందర్భంగా ఇంట్లో వస్తువులు ముట్టుకుంటే షాక్‌కు గురి కావాల్సి వస్తుంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బకల్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. చీమల కొండ సురేష్ జ్ఞాపకర్థంగా మిర్యాలగూడకు చెందిన వనమాల దుర్గాప్రసాద్ మిత్రులు వికాస్ నేతృత్వంలో లక్ష్మీ, సైదిరెడ్డి, సురేందర్, రమేష్, సాంబయ్య, శ్రీను, మమతలు రూ.4లక్షల వ్యయంతో 9 కంప్యూటర్‌లను, టీవీని అందచేయగా ప్రముఖ వ్యాపార వేత్త రంగా రంజిత్, మాధవిలు ప్రారంభించారు. అనంతరం దాతలను వారు ఘనంగా సన్మానించారు. రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పద్మావతి, రాంబాయి, మక్బా, దాశివ, నెహ్రూ, శ్రీను, సునీత, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సైదులు, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని గుండెపూరి గ్రామానికి చెందిన యువజన నాయకులు కొర్ర శ్రీనివాస్ గెలుపొందారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

## క్రీడలు పోటీలు షురూ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని పల్లెర్ల గ్రామపంచాయతీ పరిధిలో కబడ్డీ వాలీబాల్ కోకో క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జెట్ట రవీందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ స్వామి, ఉపాధ్యాయ బృందం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి




**ప్రజాపక్షం/ చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలం యువజన కాంగ్రెస్ ఫలితాల్లో చందంపేట మండలం యాపలబాయి తండా, రేకులగడ్డ గ్రామానికి చెందిన కేతావత్ హన్మనాయక్, ఎలుక జలందర్ చందంపేట యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని తమ ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్, చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక విశ్వవాహిని చర్చిలో శనివారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కృపాకర్ భక్తులకు క్రీస్తు యొక్క జన్మ వృత్తాంతాన్ని వివరించారు. అనంతరం భక్తులకు ప్రొఫెసర్ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకగా చిన్నారులకు యూనిఫాంలను పంపిణి చేసి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్, సునిత, పాస్టర్ రాబర్ట్, పాస్టర్ అనిల్‌కుమార్, పాస్టర్ వెంకటసాయి, శారద, రాజ్‌కుమార్, రేఖ, రాధిక, ప్రభాకర్, ఇందిర, బాలస్వామి, జాన్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రాంసింగ్



**ప్రజాపక్షం/దేవరకొండ:** గత రెండు నెలలుగా ఆన్‌లైన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 5700 ఓట్లతో గెలిచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు 4వ తేదిన వెలువడిన ఫలితాల్లో తెలిపారు. గతంలో విద్యార్థి సంఘంలో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్ ఎన్ఎస్‌యూఐ లో జాతీయ స్థాయికి ఎదిగారు. తర్వాత యువజన కాంగ్రెస్ లోను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీపై అనేక ఉద్యమాలు చేశారు. యువజన కాంగ్రెస్ జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు. మిర్యాల గూడ , దేవరకొండ, ముక్తల్, నారాయణపేట, సత్తుపల్లి, మునుగోడు నియోజకవర్గాలకు ఇంచార్జీగా పనిచేశారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జీగా పనిచేశారు. మొదటి నుండి దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ ప్రియశిష్యుడిగా అత్యంత నమ్మకస్థుడిగా పేరును సంపాదించారు. మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేయగా 5700 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. రాంసింగ్‌నాయక్ సతీమణి మొన్నటి వరకు మైనంపల్లి ఎంపిటిసిగా కొనసాగారు. రాబోయే రోజుల్లో ఎంఎల్ఏ సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎంఎల్ఏలు బాలునాయక్, జైవీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశం సభ్యత్వం నమోదు



**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జీ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టీడిపి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కొనసాగిస్తున్నామని అన్నారు. రూ. 100తో సభ్యత్వం పొందితే రెండేళ్ల పాటు రూ. 5లక్షల ప్రమాద బీమా పొందవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మండల మాజీ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, చందంపేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీను, రామాచారి, టిఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు వస్కుల రాజేష్, రంగయ్య, మధు, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు బాబోయ్ ...జాగ్రత్త

**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మండలంలో గత కొన్ని రోజుల నుండి వరుసగా దొంగతనాలు జరుగుతనే ఉన్నాయి. రాత్రి సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. శుక్రవారం రాత్రి దోనిపాముల గ్రామంలో మెయిన్ రోడ్డుకు ఉన్న గంట అయోధ్య ఇంట్లో చొరబడి 5 తులాల బంగారం, 70 తులాల వెండి , 2లక్షల 60వేల రూపాయల నగదును దోచుకొని వెళ్ళినట్లు బాధితుడు చెప్పాడు. అదే రాత్రి శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మాజీ చండూరు మండల అధ్యక్షుడు బంగారిగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్న ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో చొరబడి ఇంట్లో ఉన్న వస్తువులను ఆగమాగం చేశారు. చండూరు మండలంలో ఈ మధ్య దొంగల ముఠా పగలు ఊళ్లలో తిరుగుతూ తాళం వేసిఉన్న ఇండ్లనే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. దొంగలు బాబాయ్ జాగ్రత అంటూ ఊళ్లలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.చండూరు మండలానికి ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది వలస కూలీలు జీవనోపాధి కోసం వచ్చారు. వీరు ఎక్కడి వచ్చారు అనే సమాచారం ఏ గ్రామ పంచాయితీలో కాని పోలీస్ స్టేషన్‌లో కాని వివరాలు ఉన్నట్లు లేదు. ఏది ఏమైన పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేసి దొంగల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

## ప్రమాదానికి బాధ్యత వహించాలని ధర్నా



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండలంలోని జలాల్పురం చెరువు కట్ట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారు చెరువులో పడి ఐదుగురు యువకులు అక్కడికక్కడే మరణించిన సంఘటనకు నిరసనగా శనివారం ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరుతూ గ్రామస్తులు, యువకులు రాస్తారోకో ధర్నా చేశారు. మూలమలుపు వద్ద సూచిక బోర్డులు గాని చెరువు కట్టపై రక్షణ రాడ్లు పిల్లర్లు గాని నిర్మించకపోవడం ప్రమాదం నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తూ నిలదీశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సర్ది చెప్పి ధర్నాను ఉపసంహరించారు. ఈ ధర్నాలో మాజీ ఉపసర్పంచ్ బైరు బాల రాజు గౌడ్, గ్రామ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గోరంటి ప్రదీప్ రెడ్డి, పాలకుర్ల కుమార్ గౌడ్, కేసారం సురేందర్ రెడ్డి, గుండ్ల రమేష్ ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, దర్శన్ ముదిరాజ్, శ్రీరాములు ముదిరాజ్, పాలకుర్ల నవీన్ గౌడ్, బైరు శివాజీ గౌడ్, ఉపేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, బైరు భారత్ గౌడ్, కొయ్యడ శ్రీకాంత్ గౌడ్, గణేష్ గౌడ్, పిట్ట ప్రశాంత్ రెడ్డి, గుండ్ల పరమేష్ ముదిరాజ్, దినేష్ గౌడ్, శశిధర్ రెడ్డి, క్రాంతి కుమార్ గౌడ్, ఆకాష్ ముదిరాజ్, ఊర రామచంద్రం, మక్బూల్, గ్రామంలోని ప్రజలు, యువకులు పాల్గొన్నారు. కాగా జలాల్ పూర్ చెరువు కట్టమీద ప్రహరిని ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహాసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోడె బాల నరసింహా, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, కృష్ణ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో బెల్లం పట్టివేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** దేవరకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కేశ్యతండా, మేగ్యతండా, కొండమల్లేపల్లి వ్యాప్తంగా నిర్వహించిన దాడులలో సారా తయారికి ఉపయోగించే 252 కేజీల బెల్లం, 40 కేజీల పటిక, 14 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనతో సంబంధం ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సారా తయారు చేసే బెల్లం అమ్మిన, సారా తయారు చేసి అమ్మిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐ నర్సింహా, సిబ్బంది సాగర్, కృష్ణ, వేణుగోపాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభకు నాయకులు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి/దేవరకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నందు వలన శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి వస్తున్నందువలన మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ బస్సులకు జెండాలు ఊపి ప్రారంభించారు. సభకు తరలివెళ్ళిన వారిలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కైసర్‌ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రవినాయక్, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కొట్ల జగదీష్, బక్కలయ్య, వరికుప్పల శ్రీను, కార్యకర్తలు తదితరులు తరలివెళ్ళారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** విద్యార్థులకు నైణ్యమైన భోజనం అందించాలని ఏబివిపి నగర కార్యదర్శి కార్తీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఏబివిపి కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని జెడ్పి పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. తరుచుగా విద్యార్థులకు హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ అవుతున్నందు వలన పరిశుభ్రంగా పురుగులు లేనటువంటి అన్నంను విద్యార్థులకు వడ్డించాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్, అభి, వెంకటేష్, సాయి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫారం అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని రెండవ అంగన్‌వాడీ కేంద్రం, ఫ్రీ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం యూనిఫాంలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాక్‌పాషాబేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయుటకు, కేంద్రాలలో పిల్లల సంఖ్యను పెంచుటకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి, వివో పద్మ, అంగన్‌వాడీ టీచర్ రేణుక, సావిత్రి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

